ఎలగందల్ టైమ్స్
ప్రతి అక్షరం ప్రజల కోసం..
సంపుటి: 02
సంచిక: 153
తెలుగు దినపత్రిక | కరీంనగర్ | శుక్రవారం 22 నవంబర్ 2024 | పేజీలు 7



తెలంగాణలో కార్తీక మాసం సందర్భంగా నిర్వహిస్తున్న కోటి దీపోత్సవం కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. ఈ సందర్భంగా బేగంపేట ఎయిర్‌పోర్టులో ముర్ముకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్వాగతం పలికారు.


# పెండింగ్ ప్రాజెక్టులకు.. మహర్దశ

- వేములవాడ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన
- రైతుల్లో చిగురించిన ఆశలు
- సత్వరమే పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- కొత్తగా లక్షల ఎకరాలకు అందనున్న సాగునీరు..
- నెలాఖరులోపు జిల్లా ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సమీక్ష

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొన్నేళ్లుగా పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు మహర్దశ రాబోతున్నది. వేములవాడ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనతో రైతుల్లో ఆశలు చిగురించాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలతో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాలేకపోయింది. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. వాటి పురోగతిపై ఏ మాత్రం దృష్టి పెట్టలేకపోయింది. కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అయినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని ప్రకటించారు. ముఖ్యమంత్రి ప్రకటనతో పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షం కలుగనుంది. సిరిసిల్ల, వేములవాడ ప్రాంతంతోపాటు తదితర ప్రాంతాలకు కొత్తగా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందనుంది.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

6





2

## ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యంతో కూడిన విద్య

- ఇందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యంతో కూడిన విద్యను అందిస్తున్నామని, ఇందుకోసం ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని, తద్వారా విద్యార్థులు భవిష్యత్తులో వివిధ రంగాల్లో నైపుణ్యం సాధించి నిష్ణాతులవుతారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కొత్తపల్లి(హవేలీ)లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం ప్రార్థన కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి ప్రార్థన చేశారు. పాఠశాలలో విద్యా విధానం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.



3

## ఏఆర్ కానిస్టేబుల్స్ శిక్షణ పూర్తి


- పాసింగ్ ఔట్ పరేడ్‌కు హాజరైన డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ కమలాసన్‌రెడ్డి

## పెండింగ్ స్కాలర్ షిప్ విడుదల చేయాలి




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:ఈరోజు ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని తెలంగాణ చౌరస్తా వద్ద ప్లేట్లతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం మారితే మా జీవితాలు మారుతాయని కోటి ఆశలతో విద్యార్థులు, నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కడితే కనీసం విద్యార్థులను పట్టించుకున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో కనిపించడం లేదని వారు వాపోయారు. దాదాపు రెండు సంవత్సరాలుగా విద్యార్థులు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లు పెండింగ్లో ఉండడం వలన విద్యార్థులు, కళాశాల యజమాన్యాలు అనేక ఇబ్బందులు పడుతున్నా కానీ ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. గత 15 రోజుల కిందట మాపైన అధిక భారం పడుతుందని డిగ్రీ కళాశాలలో మూసివేసి ధర్నాకు దిగితే చర్చలు పెట్టి మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు వారితో చర్చలేవనెత్తిన దాతలాలు లేవు. కాగా మళ్లీ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కళాశాల యజమాన్యాలు పరీక్షలు బైకట్ చేసి బంద్ చేస్తున్నా గానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్పందించకపోవడం చాలా బాధాకరం. గుళ్ళకు గోపురలకు తిరుగుతున్న ముఖ్యమంత్రి విద్యారంగంపై ఎందుకు శ్రద్ధ చూపెట్టడం లేదని ప్రశ్నించారు.గుళ్ళకు గోపురాల పై వున్న శ్రద్ధ విద్యారంగంపై కనిపించడం లేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి. పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి, లేనియెడల రాష్ట్రంలో ఎమ్మెల్యేల, మంత్రుల కార్యాలయాలు ముట్టడిస్తాం అదేవిధంగా సెక్రటేరియట్ గోడల బద్దలు కొట్టుకొని మీ కార్యాలయం ముందు దీక్ష నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, జిల్లా సహాయ కార్యదర్శి భోగేశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్ గట్టు ఆకాష్ రాకేష్ నగర ఉపాధ్యక్షులు చందు, అక్షయ్ నాయకులు సంతోష్ పవన్ , విష్ణు, అక్షయ్, రఘు, విశ్వక్ , ప్రణయ్, విష్ణు, హరీష్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## బూర్ల వెంకటేశ్వర్లు 'పరిచయం' పుస్తకావిష్కరణ




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:ప్రముఖ కవి తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ బూర్ల వెంకటేశ్వర్లు ' పరిచయం ' సాహిత్య విమర్శనా వ్యాసాల పుస్తకావిష్కరణ కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఉదయం 11:30 కు ఉంటుందని సాహితీ సోపతి ప్రతినిధి కూకట్ల తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశాన్ని ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాల మరియు సాహితీ సోపతి సంయుక్తంగా నిర్వహిస్తుంది. సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్ హాజరై 'పరిచయం' ను ఆవిష్కరిస్తున్నారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కలువకుంట రామకృష్ణ అధ్యక్షత వహిస్తున్నారు. పుస్తక అంకిత స్వీకర్తగా సీనియర్ పాత్రికేయుడు నగునూరి శేఖర్, ప్రత్యేక ఆహ్వానితులుగా డిగ్రీ కళాశాలల లెక్చరర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కదారు సురేందర్ రెడ్డి, పుస్తక సమీక్షకులుగా కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ హాజరవుతున్నారని కూకట్ల తిరుపతి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యంతో కూడిన విద్య



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యంతో కూడిన విద్యను అందిస్తున్నామని, ఇందుకోసం ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని, తద్వారా విద్యార్థులు భవిష్యత్తులో వివిధ రంగాల్లో నైపుణ్యం సాధించి నిష్ణాతులవుతారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కొత్తపల్లి(హవేలీ) లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం ప్రార్థన కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి ప్రార్థన చేశారు. పాఠశాలలో విద్యా విధానం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కలెక్టర్ మాట్లాడుతూ జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వంద ప్రభుత్వ పాఠశాలల్లోని 200 మంది ఉపాధ్యాయులకు లైఫ్ స్కిల్స్ పై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ ఉపాధ్యాయులు విద్యార్థులకు తరగతి గది తో పాటు ప్రయోగాత్మక విద్యను బోధిస్తారని అన్నారు. ముఖ్యంగా భూమి విస్తీర్ణం, నేల రకం, కాలానికి అనుగుణంగా పంటల ఎంపిక, సేంద్రియ ఎరువులు, వాతావరణం అంచనా, మార్కెటింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు ప్రయోగాత్మక బోధన ఈ లైఫ్ స్కిల్స్ విద్యలో భాగమని తెలిపారు. తద్వారా విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో అవగాహన పెంపొందించుకొని భవిష్యత్తులో ఆయా రంగాలలో నిష్ణాతులవుతారని తెలిపారు. వారికి నచ్చిన రంగాన్ని ఎంచుకొని స్థిరపడతారని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు స్వయంగా ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ లో విత్తనాల నాటుతున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, జన్య ఫౌండేషన్ మేనేజర్ సురేంద్ర కుమార్, ఎంఈఓ అజీమ్, తహసీల్దార్ రాజేష్, ప్రధానో పాధ్యాయురాలు వెంకట పద్మాదేవి పాల్గొన్నారు.

# ఎక్సైజ్ క్రైమ్‌పై ప్రత్యేక దృష్టి సారించండి..




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ డివిజన్ ఎక్సైజ్ అధికారులతో ఎన్ ఫోర్స్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి సమీక్షా ఎక్సైజ్, ఎన్ ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ యంత్రాంగం ప్రత్యేకంగా ఎక్సైజ్ క్రైమ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి అదేశించారు. గురువారం కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల ఎక్సైజ్ సూపరిండెట్ల పరిధిలో జరుగుతున్న పని తీరుపై సమీక్షించారు. ఎక్సైజ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఎక్సైజ్ అధికారులు డ్రగ్స్, గంజాయి, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ తోపాటు నాటుసారా తయారీ, రవాణ, అమ్మకాలపై పై ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. వీటితోపాటు పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో పట్టుబ డిన గంజాయి, డ్రగ్స్‌ను డిస్పోజల్ అధికారి అనుమతితో కాల్చివేయాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం రాకుండ చర్యలు పేట్టాలన్నారు. స్టేషన్లలో చార్జీషీట్ వేయని కేసుల్లో వెంటనే చార్జీషీట్స్ వేయాలని కేసుల్లో శిక్షలు పడేవిధాంగా చర్యలు చేపడితే ఎక్సైజ్ క్రైమ్ చేయాలంటే నేరస్థులు భయపడు తారని అన్నారు. మద్యం ఎంఆర్‌పీ ధరలు కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు జరిపే విషయంపై కూడ చర్యలు చేపట్టాలన్నారు. ఎక్సైజ్ సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇస్తూ మంచి ఫలితాలను రాబాట్టాలన్నారు. ఈ ఎక్సైజ్ సమీక్షా సమావేశంలో కరీంనగర్ డిప్యూటి కమిషనర్ టి.డెవిడ్ రవికాంత్, అసిస్టేంట్ కమిషనర్ కె.వరప్రసాద్, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి సూపరిండెంట్లు పాల్గొన్నారు.

# 100 ఏళ్ళుగా ప్రజల కోసం నిలబడ్డ పార్టీ సిపిఐ



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం రోజున 10వ డివిజన్ హనుమాన్ నగర్ లో పైడిపల్లి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ కరీంనగర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని డిసెంబర్ 26 శతాబ్ది ఉత్సవాలకు సన్నదమవుతున్న నేపథ్యంలో శ్రామిక ప్రజల దళిత, బహుజనుల, బడుగు, బలహీన వర్గాల హక్కుల కొరకు సమ సమాజ వ్యవస్థ ఏర్పడాలని సమాజంలో కుల వివక్షత, ఆర్థిక,సాంఘిక, అసమానా తలు తొలగిపోవాలని నిర్విరామ పోరాటాలు చేస్తుందన్నారు. భారత దేశంలో గత వంద సంవత్సరాలుగా పేద ప్రజలకు కార్మికులకు అండగా సిపిఐ నిలబడి పోరాటం చేసిందన్నారు. వందేళ్లలో ఎన్నో చారిత్రాత్మక పోరాటాలు ప్రజల పక్షాన చేసి బూర్జవా కేంద్ర రాష్ట్ర ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల్లో అవలంబించినప్పుడల్లా సిపిఐ గా నిలబడి పాలకుల మెడలు వచ్చిందన్నారు. ఈరోజు పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అంటే అది సిపిఐ పోరాటం అన్నారు. దేశంలో కోట్లాదిమందికి భూ పోరాట నిర్వహించి భూములు పంచిన చరిత్ర సిపిఐదే అని పేర్కొన్నారు. కార్మిక చట్టాలు ఈరోజు కూడా కొనసాగుతున్నాయి అంటే దాని కారణం ఎర్రజెండా సిపిఐ పోరాట ఫలితమేనని తెలిపారు.

తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబుల ను తరిమికొట్టి హైదరాబాద్ రాష్ట్రాన్ని దేశంలో విలీనం చేసిన ఘన చరిత్ర సిపిఐ పార్టీ దని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ప్రాంతంలో సిపిఐ ప్రజల కోసం నిలబడి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంనిర్వహించి వేలాదిమందిని బలిఇచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి ప్రజలను విముక్తి చేసిందన్నారు. దొర నీ బాంచన్ నీ కాళ్లు మొక్కుతా అన్న నోటినుండి బరిసెలు పట్టి తిరగబడేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ నగరంలో సిపిఐ పార్టీ సత్తా చాటాలని దానికి సభ్యత్వాన్ని డివిజన్ లలో చేసి పార్టీ బలోపేతం కై ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పదవ డివిజన్ నాయకులు బైరి విజయ్, వీరనారాయణ, సుగ్రీవు, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఏఆర్ కానిస్టేబుల్స్ శిక్షణ పూర్తి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన వి. బి. కమలాసన్ రెడ్డి ఐ.పి.ఎస్. (డైరెక్టర్ జనరల్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ). కరీంనగర్ లోని సిటీ ట్రైనింగ్ సెంటర్ లో రాచకొండ కమీషనరేట్ కి చెందిన 248 మంది ఏ ఆర్ కానిస్టేబుల్స్ 09 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వి. బి. కమలాసన్ రెడ్డి ఐ.పి.ఎస్. (డైరెక్టర్ జనరల్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ) హాజరయ్యారు. వారితో పాటు ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమినికి విచ్చేసిన ముఖ్య అతిథికి కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి, సీటీసీ ప్రిన్సిపాల్ అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగోపాల్ పూల మొక్కలతో స్వాగతం పలికారు. ముఖ్య అతిథికి పరేడ్ కమాండర్ గౌరవ వందనం అందజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. పరేడ్ లో పాల్గొన్న ట్రైనీ కాన్స్టేబుళ్లను ముఖ్యఅతిధి పర్యవేక్షించారు. సీటీసీ ప్రినిసిపాల్ శిక్షణ పూర్తి చేసిన ట్రైనీ కానిస్టేబుళ్ళచే పోలీస్ శాఖలో ఎంతో నిజాయితీ తో, అంకిత భావంతో ప్రజలకు సేవలందిస్తామని ప్రమాణం చేయించారు.




అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అద్భుతమైన దీక్షంత్ పరేడ్ చేసారు. పరేడ్ అనంతరం సీటీసీ ప్రిన్సిపాల్ ట్రైనింగ్ సెంటర్ మరియు శిక్షణ గురించి వివరించారు.

శిక్షణ పొందిన వారిలో ఇంటర్ - 52 , గ్రాడ్యుయేట్-134 , పోస్ట్ గ్రాడ్యుయేట్- 22, ఎం బి ఏ-05 , బి టెక్ -32 , ఎం టెక్ - 02 , ఫార్మసీ -01 చదువుకున్నవారున్నారన్నారు. వీరికి శిక్షణ రెండు సెమిస్టర్లుగా అందించామని అందులో భాగంగా ఇండోర్ లో నూతన చట్టాలైనా భారత న్యాయ సంహిత, భారత నాగరిక సురక్ష సంహిత , భారతీయ సాక్ష్య అదినియం, స్పెషల్ లోకల్ చట్టాలు, పర్సనాలిటీ డెవలప్మెంట్, శాంతి భద్రతలు , భద్రత , పోలీస్ అడ్మినిస్ట్రేషన్ మరియు అవుట్ డోర్ లో భాగంగా డ్రిల్, ఫైరింగ్ , బేస్ క్యాంపు , అర్మ్స్ ట్రైనింగ్,యోగ , ఫిసికల్ ట్రైనింగ్ , కరాటేలపై శిక్షణ అందించామన్నారు. ఈ శిక్షణ సజావుగా సాగేలా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి గారు ఎంతో అన్ని విధాలుగా సహాయపడ్డారని ఈ సందర్బంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ట్విట్టర్ టిల్లు అమాయక ప్రజలను రెచ్చగొట్టకు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి పనులు చేపడుతుంటే ట్విట్టర్ టిల్లు అమాయక ప్రజలను రెచ్చగొడుతూ కుట్ర పన్నుతూ వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు. రైతుల అభిప్రాయం తెలుసుకునేందుకు లాగచర్లకు వెళ్లిన కలెక్టర్, ప్రభుత్వ అధికారులపై కిరాయి, మూకలు రౌడీలు దాడి చేయడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. రైతుల అభిప్రాయం తెలుసుకునేందుకే వెళితే అత్యంత దుర్మార్గంగా దాడి చేయడం సరైంది కాదన్నారు. ఇలాంటి ఘటనలు ఆఫ్రికాలోని బనానా



రిపబ్లిక్ లాలో కూడా చోటు చేసుకోవని తెలిపారు. గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో పెద్ద ఎత్తున పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు. ఇక్కడి యువతకు ఉద్యోగ కల్పన చేయవద్దా. పరిశ్రమలు నెలకొల్ప వద్దా.. అభివృద్ధి పనులు చేయకూడదా.. అని కేటీఆర్ ను ప్రశ్నించారు. అభివృద్ధిని అడ్డుకుంటూ బందిపోట్ల లాగా అమాయక ప్రజలను రెచ్చగొట్టడం ఏంటి అని ప్రశ్నించారు. వాళ్లు మావాళ్లే అయితే ఏంటి అరెస్టు చేసుకోండి..తమకు మహాత్మా గాంధీ కి వచ్చిన సింపతి వస్తదని గల్లా ఎగురేస్తున్నా రని పేర్కొన్నారు. ఇలాంటి చీడపురుగులను కూకటివేళ్లతో పీకేయాలని పేర్కొన్నారు.

## నిరుద్యోగ నిర్మూలనకు మొదటి ప్రాధాన్యత...



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః రానున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలనకు మొదటి ప్రాధాన్యతను ఇస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేసారు.. గురువారం ఆర్మూర్ పట్టణంలో పలువురు పట్టభద్రులను, న్యాయవాదులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు పలుకలాని కోరారు.. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చాలాచోట్ల కోర్టులకు పక్క భవనాలు లేక, అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని.. తాను ఎమ్మెల్సీగా గెలిచిన తరువాత అన్ని కోర్టులకు పక్క భవనాలను నియమిస్తామని అన్నారు...న్యాయవాద వృత్తి లోకి కొత్తగా వస్తున్న యువ న్యాయవాదులకు 5వేల గౌరవ వేతనం తో పాటు .. న్యాయవాదుల ప్రధాన డిమాండ్ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుతో పాటు .. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇప్పించెందుకు కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా 317 జీవో ద్వారా ఎంతోమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగం చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వారి స్థానికతను దృష్టిలో ఉంచుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యేవిధంగా కృషిచేసి వారికి బాసటగా నిలుస్తానని వెల్లడించారు..రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ బేసిక్, అవుట్ సోర్సింగ్, గెస్ట్ లెక్షరర్లకు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 010 పద్దు ద్వారా వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన జాబు క్యాలెండర్ అమలు అయ్యేవిధంగా కృషి చేస్తానని...ప్రభుత్వంలోని వివిధ రంగాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులతో పాటు, మినిమమ్ బేసిక్ శాలరీ అందించేందుకు కృషిచేస్తానని అన్నారు..

## అక్రమంగా మట్టిని తరలిస్తుంటే అడ్డుకున్న గ్రామస్తులు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ఃకరీంనగర్ మండలం ఇరుకుల్ల గ్రామంలో గుట్ట ప్రాంతంలో ఉన్న మట్టిని ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇరుకుల్ల గ్రామములో నిర్మిస్తున్న ఇటుక బట్టి నిర్మాణానికి తరలిస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేయగా %=×% స్థలాన్ని పర్శీలించి మట్టిని తీస్తున్న వక్తులని చట్లేకుండా తీయకూడదు అని అధికారులు మందలించారు. పట్టా భూమి అయినా ఇతర భూమిఐనా అనుమతులు లేకుండా తీయకూడదు అని అధికారులు హెచ్చరించిన కూడా మళ్ళీ తేది 20/11/2024 వ రోజున రాత్రి జేసిబి,లారీలతో మట్టిని తరలించారు. అధికారులు మట్టి తీస్తున్న వారితో చేతులు కలిపి గుట్ట ప్రాంతం లోని మట్టిని కాళీ చేశారు. గుట్ట ప్రాంతం భూమికి హద్దులు నిర్మించాలని అలాగే చెరువులు, కుంటలకి ప్రభుత్వ భూములను సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షులు కాశిపాక రాకేష్, కాంగ్రెస్ పార్టీ వినియర్ నాయకులు కోరారు.

FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE

ఫార్ట్యూన్ మెడ్‌కేర్ హాస్పిటల్ నుండి ఉద్యోగుల ప్రశంసా దినోత్సవ సందేశం

ఉద్యోగుల ప్రశంసా దినోత్సవం సందర్భంగా, ఫార్ట్యూన్ మెడ్‌కేర్ కుటుంబ సభ్యులందరికి నేను, ఎం. రాజశేఖర్ రెడ్డి, నా హృదయపూర్వక శుభాకాంక్షలు!

మీలో ప్రతి ఒక్కరికి, ఫార్ట్యూన్ మెడ్‌కేర్ హాస్పిటల్ పట్ల మీ అచంచలమైన అంకితభావం మరియు కృషికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీరు నాకు ఉద్యోగులు మాత్రమే కాదు; మీరు మా పెద్ద కుటుంబంలో విలువైన సభ్యులు. మీ నిబద్ధత, నిజాయితీ మరియు అవిశ్రాంత ప్రయత్నాలు మా ఆసుపత్రి విజయానికి మరియు వృద్ధికి గణనీయంగా దోహదం చేస్తాయి.

కరీంనగర్‌లో హెల్త్‌కేర్‌లో అగ్రగామిగా ఉండటానికి మేము ప్రయత్నిస్తున్నప్పుడు, మా వద్ద ఉన్న అద్భుతమైన బృందం కారణంగా నేను ఆశ మరియు ఆశావాదంతో నిండిపోయాను. కలిసి, మేము అద్భుతమైన మైలురాళ్లను సాధించగలము మరియు ఆరోగ్య సంరక్షణ పరిశ్రమలో కొత్త ప్రమాణాలను నెలకొల్పగలము. మనం చేసే ప్రతి పనిలో మన రోగులు మరియు వారి కుటుంబీకుల అంచనాలను ఎల్లప్పుడూ ముందంజలో ఉంచుతూ, మనం ఎదగడం, నేర్చుకోవడం మరియు ఒకరికొకరు మద్దతునివ్వడం కొనసాగిద్దాం.

మీ సహకారం, జట్టుకృషి మరియు కృషికి మీ అందరికీ చాలా ధన్యవాదాలు. మీ సహకారాలు అమూల్యమైనవి మరియు నా పక్కన అటువంటి అద్భుతమైన బృందాన్ని కలిగి ఉన్నందుకు నేను నిజంగా కృతజ్ఞుడను.

ఇక్కడ అనేక సంవత్సరాల విజయం, పెరుగుదల మరియు ఇతరుల జీవితాల్లో సానుకూల మార్పు!

శుభాకాంక్షలు,

ఎం. రాజశేఖర్ రెడ్డి
ఫార్ట్యూన్ మెడ్‌కేర్ హాస్పిటల్, కరీంనగర్



## ఎస్‌జిఎఫ్ జాతీయ చదరంగ పోటీలకు శ్లోకయుక్తి ఎంపిక...




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: 68వ ఎస్ జి ఎఫ్ యు-19 చదరంగం పోటీలో కరీంనగర్ జీనియస్ చెస్ అకాడమీ కి చెందిన శ్లోక యుక్తీ ఎంపికైనట్లు జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య తెలిపారు. ఈ సందర్భంగా శ్లోక యుక్తీ తల్లిదండ్రులను గురువారం రోజున జీనియస్ చెస్ అకాడమీ బాధ్యులు ఘనంగా సన్మానించారు. 20 నవంబర్ 2024 కొల్ కత్త లో జరిగే జాతీయస్థాయి చదరంగం పోటీలో తెలంగాణ టీంలో ఆమె ఆడనున్నారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్, డాక్టర్ వంశీకృష్ణ, శ్రవంతీ, కోచ్ లు విగోలుపు అనూష్, సుజన్ కుమార్, తరుణ్ అభిరామ్ రేవిక్ అరుణ్, నితిన్ శ్రీనిజ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో జరగబోయే వరల్డ్ ఆఫ్ కాంక్రీట్ సదస్సుకు మేయర్‌కు ఆహ్వానం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: జనవరి 21 నుండి 23 వరకు అమెరికా లో జరగబోయే వరల్డ్ ఆఫ్ కాంక్రేట్ సదస్సుకు కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్ రావు కు ఆహ్వానం లభించింది. వరల్డ్ ఆఫ్ కాంక్రేట్ సంస్థ 50 వ వార్షికోత్సవం ను పురస్కరించుకొని అమెరికా లాస్ వేగాస్ కన్వెన్షన్ లో పెద్ద ఎత్తున సదస్సు జరగనుంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు కు సంబంధిత సంస్థ ఆహ్వానం పంపింది. గత 50 సంవత్సరాలు కన్ స్ట్రక్షన్ ఇండస్ట్రీలో సేవలందించిన ఈ సంస్థ తన వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటూ... వివిధ రకాల అత్యాధునిక టెక్నాలజీ సంబంధించిన పరికరాలను, మెటిరియల్స్ ను ప్రదర్శిస్తూ... సదస్సును ఏర్పాటు చేసింది.

## మహేశ్ కుమార్ గౌడ్‌తో నామినేటెడ్ పోస్టులపై సత్యప్రసన్న రెడ్డి చర్చలు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు గారి అధ్వర్యంలో సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిథి గా వచ్చిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్న గారి సమక్షంలో పలు సమస్యలపై నామినేటెడ్ పదవులు మరియు స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల గూర్చి మాట్లాడిన కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి.

# ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ పనితీరు భేష్..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: భారతదేశంలో ఎక్కడ ఎలాంటి నేరాలు జరిగినా నిందితులను పట్టుకునేందుకు దోహదపడే వ్యవస్థ సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ (సీఎఫ్ఎస్-ఎల్) అని కేంద్ర హెూంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. హత్యలు, అత్యాచారాలు, దొంగతనాలతోపాటు నార్కొటిక్, సైబర్, మనీ లాండరింగ్ నేరాలకు పాల్పడిన దోషులను పట్టుకునేందుకు దొహదపడేలా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో సీఎఫ్ఎస్ఎల్ సంస్థను తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. ఈరోజు మధ్యాహ్నం మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తో కలిసి హైదరాబాద్ రామాంతాపూర్ లోని సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ(సీఎఫ్ఎస్ఎల్), నేషనల్ సైన్స్ ఫోరెన్సిక్ లాబోరేటరీ(ఎన్సీఎఫ్ఎల్), సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ (సీడీటీఐ) సంస్థలను కేంద్ర మంత్రి సందర్శించారు. మధ్యాహ్నం 2 గంటలకు విచ్చేసిన బండి సంజయ్ దాదాపు రెండున్నర గంటలపాటు అక్కడే గడిపారు. ఆయా సంస్థల్లోని ప్రతి విభాగానికి వెళ్లి పరిశీలించారు. అధికారులతో సమావేశమై ఆయా విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. దక్షిణ భారత దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఈ సంస్థలు హైదరాబాద్ లో ఉండటం గర్వకారణమన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి వేలాది కేసుల పరిష్కారానికి ఈ సంస్థలను సంప్రదించడంతోపాటు నేర పరిశోధనకు అవసరమైన ప్రామాణిక పత్రాలను సీఎఫ్ఎల్ఎల్ అందజేస్తోందని అధికారులు కేంద్ర మంత్రికి వివరించారు. తొలుత సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీని సందర్శించిన బండి సంజయ్ ను సంస్థ జాతీయ విభాగం డైరెక్టర్ ఎస్.కే.జైన్, హైదరాబాద్ ఇంఛార్జ్ రాజీవ్ గిరోటీ స్వాగతం పలికారు. ఈ సంస్థ ఉన్నతాధికారులతో సమావేశమైన కేంద్ర మంత్రి సీఎఫ్ఎస్ఎల్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ ఫోరెన్సిక్ డివిజన్, ఆక్సిజన్ ఫోరెన్సిక్ డివిజన్, డీఎన్ఏ, బయాలజీ డివిజన్, నార్కొటిక్, కెమిస్ట్రీ డివిజన్, ఫిజిక్స్ డివిజన్, సైకాలజీ డివిజన్ తోపాటు డాక్యుమెంటేషన్ డివిజన్లను సందర్శించారు. క్లిష్టమైన కేసుల పరిష్కారంలో అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ కార్యాచరణపై అధికారులను అడిగి తెలుసుకోవడంతోపాటు కేంద్రం నుండి అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు తగిన ప్రతిపాదనలను కోరారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ చేతులు మీదుగా సంస్థ ఆవరణలో మొక్కలు నాటారు.

# 1102 మంది పోలీస్ ట్రైనింగ్ పూర్తి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ లోని రాంనగర్ నందు గల పోలీస్ శిక్షణ కళాశాల యందు 1102 మంది శిక్షణార్థులు, శిక్షణ పొంది లో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమములో పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ గారు అయిన శ్రీ శ్రీనివాస్ గారి అధ్వర్యంలో జరగగా, ముఖ్య అతిధిగా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, డైరెక్టర్ జనరల్ శ్రీ విజయ్ కుమార్, గారు హాజరు అయినారు. పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ . శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఇట్టి శిక్షణ తేది:21.02.2024 రోజున ప్రారంభం అయి ఈ రోజు తేది: 21.11.2024 నాడు పూర్తి అయిందని తెలియజేసినారు. (ట్రైనింగ్) మేడమ్ శ్రీమతి అభిలాష్ బిస్త్ గారి సూచనల మేరకు ఈ శిక్షణార్థుల, శిక్షణ స్థాయిని, కానిస్టేబుల్ స్థాయి నుండి సబ్ ఇన్స్పెక్టర్ స్థాయికి పెంచి, మారుతున్నా అవసరాలకనుగుణంగా వారిని కంప్యూటర్, సైబర్ నేరాలతో పాటు, , మానవ అక్షమా రవాణా, మాదకద్రవ్యాల నిరోదాలతో పాటు, మేజర్ -మైనర్, స్థానిక ప్రత్యేక చట్టాలపై మరియు పోరెన్సిక్ మెడిసిన్ %ఽ% సైన్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, అలాగే స్క్వాడ్ డ్రిల్, ఫిసికల్ ట్రైనింగ్, లారీ వెపన్ డ్రిల్, మొదలగు ట్రైనింగ్ తో పాటు వ్యక్తిగత రక్షణ కొరకు తైక్వాండో, కరాటీ క్రావ్ మేఘా లాంటి వాటితో అనుభవజ్ఞులైన మరియు గెస్ట్ ఫ్యాకల్టీ లను ఏర్పాటు చేసి లలో శిక్షణ ఇచ్చినట్లు తెలియ చేసినారు. ముఖ్య అతిది రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, డైరెక్టర్ జనరల్ శ్రీ విజయ్ కుమార్, గారు శిక్షణార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. శిక్షణార్థులు సాంకేతికతను మెరుగు పరుచుకొని చట్టాలపై అవగాహనా పెంచుకుంటూ మానసికంగా, శారీరకంగా సన్నద్ధం కావాలి అని, అలాగే ఉద్యోగంలో క్రమశిక్షణతో పాటు ప్రజల హక్కులను కాపాడుతూ వారి పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ, పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులు మరియు మహిళలు, పిల్లలు, వృద్ధుల పట్ల నిస్వార్థంగా నిజాయితీతో సేవ చేసినపుడే పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం పెరుగుతుంది అని పేర్కొన్నారు. శిక్షణార్థులను ఉద్దేశించి 'మీరు చేసే ప్రతి చర్య కూడా డిపార్ట్మెంట్ యొక్క గౌరవ ప్రతిష్టలు పెంచేవిగా ఉండాలిఇతరులకు ఆదర్శంగా నిలవాలి" అని ప్రసంగించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: చిగురుమామిడి: రానున్న స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని డిఎస్పీ జిల్లా అధ్యక్షులు తాళ్ల నరేష్పి లుపునిచ్చారు.గురువారం చిగురుమామిడి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులను అన్ని విధాల ఆదుకుంటామని చెప్పి చివరికి రైతుల ఆశలపైన నీళు చల్లారన్నారు.అధికారంలోకి రాగానే రైతులను అరిగోస పెడుతుందని ధ్వజమెత్తారు.రూ.2.లక్షల పైన ఉన్న రైతులకు ఇంతవరకు రుణమాఫీ ఎందుకు చెయ్యలేదో చెప్పాలన్నారు.పట్టుబడి సాయం కింద వచ్చే రైతు భరోసా పత్తా లేకుండా పోయిందా అని ప్రశ్నించారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్ల రైతులు ప్రైవేటు మిల్లులకు తక్కువ ధరకు అమ్ముకుని తీవ్ర నష్టపోయారని పేర్కొన్నారు. మండలంలో పండిన సగం ధన్యాన్ని ఇప్పటికే దళారులు మిల్లులకు తరలించారని...కొందరు కాంగ్రెస్ నాయకులు కొనుగోలు సెంటర్లో దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని అరోపించారు.అలాగే పత్తి కొనుగోళ్ల విషయంలో కూడా రైతులకు మద్దతు ధర రావడంలేదని వాపోయారు. రైతులకు తీవ్ర నష్టం చేస్తున్న వీరికి రానున్న స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

# దీక్షాదివస్ సభకు స్థల పరిశీలన

- సుభాష్ నగర్, అలుగునూరు ప్రాంతాల్లో పర్యటించి... స్థల పరిశీలన
- 29 న ఘనంగా దీక్షాదివాస్ కార్యక్రమం చేయాలని పార్టీ అధిష్టానం నిర్ణయం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : కవులు, కళాకారులు, ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమకారులు, నాయకులతో కరీంనగర్ నగరంలో నవంబర్ 29 న ఘనంగా దీక్షాదివాస్ కార్యక్రమం చేస్తామని కరీంనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ఇందులో భాగంగా గురువారం రోజు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి. వి రామకృష్ణ రావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, పలువురు బీఆర్ఎస్ కార్పోరేటర్లలతో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సుభాష్ నగర్, అలుగునూరు ప్రాంతాల్లో పర్యటించారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు కరీంనగర్ లోనే దీక్షాదివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబోయే ఏర్పట్లలో భాగంగా రెండు చోట్లా దీక్షాదివాస్ సభ కోసం స్థల పరిశీలన చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న నినాదంతో కరీంనగర్ నుండి నవంబర్ 29 న ఆమరణ నిరహార దీక్ష చేపట్టిన నేపథ్యంలో ఆ రోజున దీక్షాదివాస్ ను కరీంనగర్ లోనే చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీస్కుంది. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గత 60 సంవత్సరాలుగా పోరాటం చేసినా... ఆనాటి రాజకీయ నాయకులు వారి స్వలాభం కోసం ఉద్యమాన్ని వాడుకున్న పరిస్థితులు కల్లారా చూశామని గుర్తు చేశారు. కానీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కావాలని కేసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే గొప్ప నినాదం తో ఆనాడు కరీంనగర్ జిల్లా నుండే నవంబర్ 29 న ఆమరణ నిరహార దీక్ష కోసం సిద్దిపేట బయలు దేరారని గుర్తు చేశారు. దీక్షకు బయదేరిన కేసిఆర్ అలుగునూరు ప్రాంతాల్లో అరెస్టు అవడం ఉద్యమం ఉవ్వెత్తున సాగడంతో తదనంతరం తెలంగాణ రాష్టం ఏర్పడిందన్నారు. తెలంగాణ ఉద్యమానికి పెట్టింది పేరు కరీంనగర్ జిల్లా అని గుర్తు చేశారు. నగరంలోని తీగలగుట్ట పల్లి నుండే కేసిఆర్ దీక్షను చేపట్టేందుకు బయలుదేరారు కాబట్టే ఆరోను దీక్షాదివాస్ గా చేయడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 29 న పెద్ద ఎత్తున దీక్షాదివాస్ కార్యక్రమం చేపట్టబోయేందుకు నగరంలో రెండు చోట్లా సభ కోసం స్థల పరిశీలన చేశామని తెలిపారు. అనువైన స్థలంను గుర్తించి అధిష్టానం కు పంపిస్తామని తెలిపారు. కరీంనగర్ లోనే కేసిఆర్ దిక్షకు వెల్లారు కాబట్టి దీక్షాదివాస్ కార్యక్రమం అక్కడే చేయాలని అధిష్టానం నిర్ణయం తీస్కుందన్నారు. దీక్షాదివాస్ కార్యక్రమం ను కవులు, కళాకారులు, ఉద్యమ కారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు, మహిళలు, తదితరులతొ గొప్పగా నిర్వహిస్తామని తెలిపారు. దీక్షాదివాస్ సభ కోసం సుభాష్ నగర్, అలుగునూరు ప్రాంతాల్లో రెండు చోట్ల స్థలాలను చూశామని.. అందులో ఒక చోట కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. స్థలం పై పార్టీకి నివేదిక అందించి దీక్షాదివాస్ ఏర్పాట్లు ప్రారంభం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కంసాల శ్రీనివాస్, నక్క పద్మ కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# వెంకన్న ఆలయ నిర్మాణం చేపట్టాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ఃకలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణంకు మళ్లీ అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే అట్టహాసంగా భూమి పూజ జరిగి.. నిర్మాణం వైపు అడుగులు పడిన సమయంలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ రావడంతో.. నిర్మాణంలో ఆలస్యం జరిగింది. దీంతో.. మళ్లీ భుజాన వేసుకున్న గంగుల కమలాకర్.. గుడి నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే.. గురువారం మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి తీసుకున్న చొరవ 10 ఎకరాల భూమి కేటాయింపు విషయాన్ని వివరించారు. అలాగే.. టీడీడీ బోర్డు రూ.20 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని వివరించారు. కరీంనగర్‌లో వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రజల చిరకాల వాంఛ అని.. తప్పకుండా నిర్మాణం



వెంటనే చేపట్టాలని, ఇందుకు కావాల్సిన పూర్తి సహకారాన్ని అందిస్తామని నాయుడుకు వివరించారు. విషయాన్ని పూర్తిగా విన్న నాయుడు.. దేవస్థానం నిర్మాణం వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పినట్లుగా గంగుల కమలాకర్ తెలిపారు. నిర్మాణం విషయాన్ని ప్రథమ ప్రాధాన్యత కింద తీసుకుంటామని, అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని నాయుడు తెలిపినట్లుగా గంగుల తెలిపారు. తమ విజ్ఞప్తిపై ఛైర్మన్ అత్యంత సానుకూలంగా స్పందించారని తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవానికి 2023లో భూమి పూజదఆలయ నిర్మాణ అనుమతి పత్రాలను అందజేసిన అప్పటి టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి 2023 మే 31వేదమంత్రోచ్చారణలతో టీటీడీ ఆలయ భూమి పూజ, శంకుస్థాపన అదే ప్రాంగణంలో సాయంత్రం అంగరంగ వైభవంగా శ్రీవారి కళ్యాణోత్సవం కరీంనగర్ కేంద్రంగా ఉత్తర తెలంగాణ ప్రజలకు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుని దర్శనం చేరువ చేయడానికి గత తెలంగాణ ప్రభుత్వంలో శ్రీకారం చుట్టారు. . తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ లో 10ఎకరాల స్థలాన్ని టీటీడీ ఆలయానికి కేటాయించారు. స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఇతర బీఆర్ఎస్ నాయకుల కృషితో కరీంనగర్ వాసులకు ఆ వెంకటేశ్వరుని దర్శన కల సాకారం చేసేందుకు గాను 2023 మే 31 వేదమంత్రోచ్చారణలతో టీటీడీ ఆలయ భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమం అత్యంత అట్టహాసంగా జరిగింది. అదే ప్రాంగణంలో అదే రోజు సాయంత్రం అంగరంగ వైభవంగా శ్రీవారి కళ్యాణోత్సవం కనుల పండుగలా జరిగింది. అప్పుడు అనాటి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి చేతులమీదుగా నిర్మాణ పత్రాలు అందుకున్నరు.

## ఆదరిస్తే శాసన మండలిలో గళం విప్పుతా



చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్ : పట్టభద్రుల, నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని ప్రైవెట్, ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటానని, ఏ రాత్రి ఫోన్ చేసిన ఫోన్ ఎత్తే అలవాటు తనకు ఉందని 24/7 ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటానని మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ ( బీ. ఆర్. ఎస్ ) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు అన్నారు. గురువారం చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవెట్ విద్యార సంస్థల్లో బీ ఆర్ ఎస్ ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి గా విస్తృత ప్రచారం నిర్వహించారు.

## రేవంత్ రెడ్డి తిట్ల పురాణం కోసమే సభలు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ఃముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయోత్సవ సభల పేరిట నిర్వహిస్తున్న సభలు పూర్తిగా తిట్ల పురాణాలకు , రాజకీయాలకు వేదికలుగా మారాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రోజున కరీంనగర్, మానకొండూర్, చొప్పదండి, హుజురాబాద్ నియోజకవర్గాలలో ఆయా నియోజకవర్గాల బిజెపి ముఖ్య నేతల సమావేశాలు జరిగాయి. ఇట్టి సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని , ఆరుగ్యారెంటీలు, 420 హామీలు, డిక్లరేషన్ ల గురించి నోరెత్తకుండా 11 నెలలకాలంగా కాంగ్రెస్ సర్కార్ టైం పాస్ వలన చేస్తుందని విమర్శించారు.

## ఆలిండియా బీసీ సంఘం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షునిగా శ్రీనివాస్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ఃసంక్షేమ సంఘం అధ్యక్షునిగా లింగంపల్లి కరీంనగర్ , ఎలగందల్ టైమ్స్ ఆలిండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ సంఘం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షునిగా లింగపల్లి శ్రీనివాస్ నియమితులయ్యారు . ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు . పూలే , అంబేద్కర్, కోమూర్ భీమ్ , అబ్దుల కలాం ఆశయాల సాధన కోసం పని చేయాలని ఆయన సూచించారు .. తన నియామకానికి సహకరించిన వారికి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు .

# పెండింగ్ ప్రాజెక్టులకు మహర్దశ

- వేములవాడ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన
- రైతుల్లో చిగురించిన ఆశలు
- సత్వరమే పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- కొత్తగా లక్షల ఎకరాలకు అందనున్న సాగునీరు..
- ఈ నెలాఖరులోపు జిల్లా ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సమీక్ష



(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొన్నేళ్లుగా పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు మహర్దశ రాబోతున్నది. వేములవాడ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనతో రైతుల్లో ఆశలు చిగురించాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలతో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాలేకపోయింది. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. వాటి పురోగతిపై ఏ మాత్రం దృష్టి పెట్టలేకపోయింది. కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అయినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని ప్రకటించారు. ముఖ్యమంత్రి ప్రకటనతో పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షం కలుగనుంది. సిరిసిల్ల, వేములవాడ ప్రాంతంతోపాటు తదితర ప్రాంతాలకు కొత్తగా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందనుంది.

## తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులకు ప్రాధాన్యం

గత బీఆర్ఎస్ సర్కార్ వలే ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులకు నిధులు వినియోగించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం జాగ్రత్త పడుతున్నది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చే పెండింగ్ ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. తక్కువ ఖర్చుతోనే సాగునీటి ఇబ్బందులను పరిష్కరించాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం పేరిట లక్షలాది కోట్లు ప్రజాధనం వృథా చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తున్నది. తాము అలా కాకుండా ఎక్కడైతే రైతులకు తక్కువ ఖర్చుతో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 1,81,000 కోట్లను ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టును మాత్రమే అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ విధంగా ఆరోపణలు రాకుండా ముందు జాగ్రత్తగా సీఎం నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నది.

## పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షం..

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షం కలగనుంది. శ్రీపాద ఎల్లంపల్లి స్టేజ్ టు ఫేజ్ వన్ పనులు త్వరితగతిన పూర్తిచేసి కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల్లో 1,51,400 ఎకరాలకు ఈ సంవత్సరంలోనే సాగునీరును ప్రభుత్వం అందించనుంది. రైతన్న సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా పనులను స్పీడ్ అప్ చేయనుంది. అవసరం ఉన్నచోట ఎన్ని నిధులు అవసరమో వాటి అంచనాల ప్రకారం ప్రభుత్వం నిధులు తక్షణమే విడుదల చేయనుంది.

## 9వ ప్యాకేజీ పనులు 83 శాతం పూర్తి

కాళేశ్వరం ప్రాజెక్ట్ 9వ ప్యాకేజీ పనులు 83 శాతం పూర్తయ్యాయి. మరో ఏడాదిలో రూ.340 కోట్లు ఖర్చు పెట్టి 80 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు ప్రభుత్వం సాగునీరు అందించనుంది. అదేవిధంగా మరో ప్రాజెక్ట్ అయిన కలికోట-సూరమ్మ ప్రాజెక్టుకు రూ.70 కోట్లు ఖర్చు పెట్టారు. మరో రూ.30 కోట్లు నిధులను ఖర్చు చేసి పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయనున్నారు. అలాగే ఎల్లంపల్లి ప్రాజెక్ట్ స్టేజీ 2 ఫేస్ 1 పనులు పూర్తిచేసి 1.51లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజీ 2లో పెండింగ్ పనులకు రూ.170 కోట్లు ఖర్చు చేసి, వేములవాడ నియోజకవర్గంలో 40,500 ఎకరాలు, కోరుట్లలో 2,500 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది ప్రభుత్వం. అదేవిధంగా కాళేశ్వరం ప్యాకేజీ 9, 10, 11లో పనులు పూర్తిచేసి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించే ప్రణాళికలతో రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టితో ముందుకు సాగుతున్నారు. ఈ ప్రాజెక్టుల పెండింగ్ పనులు పూర్తయితే ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల కు పూర్తిస్థాయిలో సాగునీరు అంతే అవకాశం ఉంది. ఇకపై రైతులు సాగునీటికి ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది.

## 30న మంత్రి ఉత్తమ్ సమీక్ష

జిల్లా ఇన్‌చార్జి మంత్రి, సాగునీటి పౌరసరఫరాల శాఖ మంత్రి ఈ నెల 30న జిల్లాకు రానున్నారు. ఈ మేరకు ప్రత్యేకంగా సమావేశమై జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించనున్నారు. అదేవిధంగా జిల్లా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అమలు చేయాల్సిన ప్రణాళికపై చర్చించనున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు అధికారులతో కలిసి పూర్తిస్థాయిలో సమీక్ష చేయనున్నారు. పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించిన పనులు ఎక్కడ వరకు వచ్చాయి.. వాటికి సంబంధించిన నిధులు ఎంతవరకు అవసరమో.. వాటిని ఎన్ని రోజుల్లో పూర్తి చేసే అవకాశం ఉంది. ఆ మేరకు ప్రణాళిక విధించుకుని మంత్రి ప్రత్యేక దృష్టిసారించ నున్నారు. పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని లక్ష్యంతో మంత్రి కంకణం కట్టుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయాలని సంకల్పంతో ఉన్నారు. అదేవిధంగా ఈనెల 30న జిల్లాలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులపై కూడా సమీక్ష నిర్వహించనున్నారు. మొత్తానికి వేములవాడ సభలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా పెండింగ్ ప్రాజెక్టులన్ని ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. దీంతో ఉమ్మడి జిల్లా రైతాంగం లో కొత్త ఆశలు చిగురించాయి. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయితే తమకు సాగునీటి బాధ తప్పుతుందని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణలో శత్రు ఆస్తుల లెక్క తేల్చండి

- డిసెంబర్‌లోగా రికార్డుల పరిశీలన, సర్వే పూర్తి చేయండి
- జనవరి తొలివారంలో నివేదిక ఇవ్వండి
- తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేంద్ర, రాష్ట్ర అధికారులతో కేంద్ర మంత్రి సమీక్ష



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణలో కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా(సెపీ) సంరక్షణలో ఉన్న శత్రు ఆస్తుల (ఎనిమీ ప్రాపర్టీ) లెక్క తేల్చాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని హైదరాబాద్, రంగారెడ్డి, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లో శత్రు ఆస్తుల వివరాల విచారణను వచ్చే నెలాఖరు నాటికి పూర్తి చేసి, జనవరి మొదటి వారంలో నివేదిక ఇవ్వాలని కోరారు. గురువారం ఉదయం హైదరాబాద్ లోని హోటల్ మారియట్ లో ఎనిమీ ప్రాపర్టీకి సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సెపీ ముంబై విభాగ అధికారులతోపాటు రెవిన్యూ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, హోంశాఖ సహాయ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అంద్ర వంశీ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్, వికారాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు హాజరయ్యారు. 1962లో చైనీస్ దండయాత్ర, 1965 నుండి 1971 వరకు నిర్వహించిన ఇండో-పాక్ యుద్ధం అనంతరం భారత్ నుండి వెళ్లిపోయి పాకిస్తాన్, చైనాలో స్థిరపడి ఆయా దేశాల పౌరసత్వం తీసుకున్న వ్యక్తులకు సంబంధించి భారత్ లో ఉన్న ఆస్తులను శత్రు(ఎనిమీ ప్రాపర్టీ) ఆస్తులుగా ప్రభుత్వం గుర్తించింది. వీటి సంరక్షణ బాధ్యతలను కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా(సెపీ)కు అప్పగించింది. తెలంగాణ, ఏపీతోపాటు దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాదాపు 13 వేల వరకు శత్రు ఆస్తులున్నట్లు కేంద్రం వద్ద రికార్డులున్నాయి. వీటి మార్కెట్ విలువ వేల కోట్లు ఉన్నట్లు గుర్తించింది. ఎనిమీ ప్రాపర్టీ చట్టంలోని సెక్షన్ 8(ఏ) ప్రకారం ఈ ఆస్తులను విక్రియంచే అధికారం కేంద్రానికి ఉంది. అయితే నాటి నుండి నేటి వరకు ఈ ఆస్తులు చాలా చోట్ల అన్యాక్రాంతమయ్యాయి. మరికొన్ని ఆస్తులకు సంబంధించి న్యాయ వివాదాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణలోని ఎనిమీ ఆస్తుల వివరాలపై దాదాపు 2 గంటలపాటు ప్రత్యేకంగా సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా 234 శత్రు ఆస్తులన్నాయని పేర్కొన్న అధికారులు రంగారెడ్డిలో 180, హైదరాబాద్ లో 44, కొత్తగూడెంలో 7, వికారాబాద్ లో 3 శత్రు ఆస్తులున్నాయని వివరించారు. వీటిలో మెజారిటీ స్థలాలు అక్రమణలకు గురయ్యాయని, నిర్మాణాలు కూడా ఉన్నాయని తెలిపారు. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి మియాపూర్, కొత్వాల్ గూడ లో, హైదరాబాద్ చిక్కడపల్లి, ముషీరాబాద్ తోపాటు పాతబస్తీలోనూ విలువైన ఆస్తులు అన్యాక్రాంతమైనట్లు అధికారులు వివరించారు.

# నిరుద్యోగ నిర్మూలనకు మొదటి ప్రాధాన్యత

## ఆర్మూరులో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రానున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలనకు మొదటి ప్రధాన్యతను ఇస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేసారు.. గురువారం ఆర్మూర్ పట్టణంలో పలువురు పట్టభద్రులను, న్యాయవాదులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు పలుకలాని కోరారు.. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చాలాచోట్ల కోర్టులకు పక్క భవనాలు లేక, అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని.. తాను ఎమ్మెల్సీగా గెలిచిన తరువాత అన్ని కోర్టులకు పక్క భవనాలను నియమిస్తామని అన్నారు...న్యాయవాద వృత్తి లోకి కొత్తగా వస్తున్న యువ న్యాయవాదులకు 5వేల గౌరవ వేతనం తో పాటు .. న్యాయవాదుల ప్రధాన డిమాండ్ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుతో పాటు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇప్పించెందుకు కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా 317 జీవో ద్వారా ఎంతోమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగం చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వారి స్థానికతను దృష్టిలో ఉంచుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యేవిధంగా కృషిచేసి వారికి బాసటగా నిలుస్తానని వెల్లడించారు..రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ బేసిక్, అవుట్ సోర్సింగ్, గెస్ట్ లెక్షరర్లకు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 010 పద్దు ద్వారా వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు..


పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక
(నిజామాబాద్ - కరీంనగర్ -ఆదిలాబాద్ - మెదక్)
రెండవ విడుత ఎన్రోల్మెంట్ : నవంబర్ 23 - డిసెంబర్ 9 వరకు
మీ ఉచిత ఎన్రోల్మెంట్ కొరకు, ఒకవేళ మొదటి విడుతలో రిజెక్ట్ అయిన అప్లికేషన్
సరిచేయుట కొరకు ఈ క్రింది నెంబర్లకి ఈ డాక్యుమెంట్స్ పంపగలరు.
కరీంనగర్ - 8106727077
పెద్దపల్లి - 9063429414
జగిత్యాల - 9063429415
సిరిసిల్ల - 9063429416
ఆదిలాబాద్ - 9063429417
మంచిర్యాల - 9063429418
ఆసిఫాబాద్ - 9063429419
నిర్మల్ - 7989370028
మెదక్ - 7093095182
సిద్దిపేట - 7093095184
సంగారెడ్డి - 6281176976
నిజామాబాద్ - 7386247077
కామారెడ్డి - 8919202956
అవసరమైన డాక్యుమెంట్స్
పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో
డిగ్రీ మెమో / ప్రొవిజనల్ సర్టిఫికేట్
ఓటరు ID & ఆధార్ కార్డ్
PRASANNA HARIKRISHNA CONNECTS
ప్రసన్న హరికృష్ణ
పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి
PRASANNA HARIKRISHNA CONNECTS
Prasanna Harikrishna Connects